క్లుప్తంగా

సినీ ప్రముఖులకు సన్మానం



సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తాండూర్: మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ దుర్గా నవ రాత్రుల సందర్భంగా ఆదివారం దర్శనానికి వచ్చిన ప్రముఖ దర్శక నిర్మాత ఏకారి ఫిలిమ్స్ డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ సత్య నారాయణ ఓహో, సినిమా హీరో రఘురాం, విలన్ భిక్షపతి, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ విజయ సేనను ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ఆశీర్వాద మంత్రాలతో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు అభినవ సంతోష్ కుమార్, కాసన గొట్టు బాపూజీ, కొంకొముట్టి సత్యనారాయణ,గందెశ్రీ సత్యనారాయణ,కౌట్టి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మురికిగా వస్తున్న తాగునీరు



మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో సరఫరా చేస్తున్న తాగునీరు మురికిగా వస్తోంది. దీంతో ప్రజలు ఆ నీటిని తాగేందుకు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్ దీనిపై స్పందిస్తూ, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నీటి సరఫరా ట్రయల్ రన్ నడుస్తుందని, దీంతో మట్టి నీరు వచ్చే అవకాశం ఉన్నందునా, ప్రజలు నీటిని మరిగించి, వడపోసి తాగాలని కోరారు.

మద్యం స్వాధీనం

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలో రెండు కిరాణా దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అనుమతిలేని మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాజు తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన వావిలాల సత్యం తన కిరాణం దుకాణంలో బెల్ట్‌షాపు నడుపుతున్నాడన్న సమాచారంతో ఎస్సై రాజేందర్ తనిఖీలు చేయగా రూ.5000 విలువ గల మద్యం లభించింది. అండలమ్మ కాలనీకి చెందిన సల్వాల రాజశేఖర్ తన కిరాణం షాపులో మద్యం విక్రయిస్తుండగా ఎస్సై జగదీష్ రూ.1770 విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నిక నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

గద్దర్, జహీద్ అలీఖాన్‌లకు నివాళి



సంస్మరణ సభలో పాల్గొన్న నాయకులు

నస్పూర్: ప్రజా యుద్ధనౌక గద్దర్, లౌకిక ప్రజాస్వామి జహీద్ అలీఖాన్‌లకు పలువురు నివాళి అర్పించారు. భారత్ బచావో, బీసీ ఐక్య వేదిక, సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో ప్రజాకవి గద్దర్, లౌకిక ప్రజాస్వామి జహీర్ అలీఖాన్‌ల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గద్దర్ సింగరేణి కార్మికుల సమస్యలపై అనునిత్యం పోరాడిన వ్యక్తి అని, పేద పీడిత వర్గాల గొంతుక అని తెలిపారు. కార్యక్రమంలో భారత్ బచావో నేషనల్ కన్వీనర్ జై సింగ్ రాథోడ్, సామాజిక న్యాయ వేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డెపల్లి మనోహర్, భారత్ బచావో మంచిర్యాల జిల్లా చైర్‌పర్సన్ మల్లయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, మంచిర్యాల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లచ్చన్న, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ టిక్కెట్ కోసం దరఖాస్తు



దరఖాస్తు చేస్తున్న కల్పన

బెల్లంపల్లి: వైఎస్సార్ తెలంగాణపార్టీ (వైటీపీ) తరఫున బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి బెల్లంపల్లికి చెందిన జాగటి కల్పన దరఖాస్తు చేశారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లో ఉన్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయానికి ఆదివారం వెళ్లి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ బెజ్జంకి అనిల్‌కుమార్ చేతుల మీదుగా కల్పన దరఖాస్తు చేశారు. ప్రస్తుతం కల్పన వైటీపీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు.

దుర్గమ్మా.. దీవించు



నెన్నెలలో పూజల్లో పాల్గొన్న భక్తులు



చెన్నూర్ కూరగాయల మార్కెట్లో...



రాళ్లపేట్ రోడ్ నంబర్–1లో...



న్యూ నాగార్జునా కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు



జన్నారం: పొన్కల్‌లో...



మాదారం శ్రీ కోదండ రామాలయంలో...

మంచిర్యాలఅర్బన్/మందమర్రిరూరల్/తాండూర్/బెల్లంపల్లి/నెన్నెల/జన్నారం/కాసిపేట/చెన్నూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/నస్పూర్/: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా, పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో దుర్గాదేవి ఉత్సవ విగ్రహాలను బాజాభజంత్రీల మధ్య మండపాలకు తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా దుర్గాదేవి రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. మందమర్రిలో ఏరియా జీఎం మనోహర్ సవిత, సీఐ మహేందరర్ రెడ్డి, ఎస్సై చంద్రకుమార్ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శాంతిఖని షాఫ్ట్ మైన్ ఆవరణలో దుర్గాదేవి గుడిలో గని ఏజెంట్ ఆర్.విజయ్ ప్రసాద్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సల్లంగా చూడాలని దుర్గాదేవిని వేడుకున్నారు.



మందమర్రిలో పూజలు



జిల్లా కేంద్రంలోని గౌతమినగర్‌లో...



బెల్లంపల్లి: పూజలు చేస్తున్న అధికారులు

బీజేపీకి అవకాశం ఇవ్వండి

- వివేక్ వెంకటస్వామి



బీజేపీలో చేరిన కాసిపేట యువకులు

మంచిర్యాలటౌన్: వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని, రాష్ట్ర అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏసీసీ, గొల్లవాడ, మారుతి నగర్‌లలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీని గెలిపించుకోవాలని కోరారు.

యువకులకు సన్మానం

కాసిపేట: మండలంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను ఆదివారం భారత జాగృతి ఆధ్వర్యంలో సన్మానించారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు ప్రేంరావు చేతుల మీదుగా ఎంపికైన 11మందిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి మండలాధ్యక్షుడు సోదరి సురేష్, నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు గంగ, కో కన్వీనర్ కనక వంశీకృష్ణ, రత్నం రాజన్న, కుర్సింగ వసంతరావు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

'పేదలకు కంటి చూపు ప్రసాదించడమే లక్ష్యం'



చికిత్స చేయించుకున్న వృద్ధులతో మధుసూదన్‌రావు

బెల్లంపల్లి: పేదలకు కంటి చూపును ప్రసాదించడానికి చిత్త శుద్ధితో పని చేస్తున్నామని మంచిర్యాల లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ వి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మంచిర్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బెల్లంపల్లి లయన్స్ క్లబ్ కంటి దవాఖానాలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 30మంది పేదలకు కంటి శస్త్ర చికిత్స చేసి కళ్లద్దాలు అందజేశారు. ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో మంచిర్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాలాజీ, ఐ స్క్రీనింగ్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ గుండా శ్రీనివాస్, బెల్లంపల్లి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ రామస్వామి, కార్యదర్శి వినోద్‌కుమార్, కోశాధికారి వెంకటస్వామి, వృద్ధులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'లాభాల వాటా చెల్లించాలి'

శ్రీరాంపూర్: సింగరేణి కార్మికులకు సోమవారం చెల్లించే లాభాల వాటను ఆపకుండా చెల్లించాలని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు శంకర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ పేరుతో యాజమాన్యం నేడు పంపిణీ చేయాల్సిన లాభాల వాటాను నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లాభాల వాటా పంపిణీకి సంబంధించిన సర్క్యులర్ ఈ నెల 4న విడుదలైందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఈ నెల 9న వచ్చిందని, ఎన్నికల కోడ్ కంటే ముందే లాభాల వాటా సర్క్యులర్ విడుదలైన నేపథ్యంలో కోడ్‌కు సంబంధం లేదన్నారు. కంపెనీ కావాలని లాభాల వాటా చెల్లించకుండా జాప్యం చేస్తుందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

'చెన్నూర్ టిక్కెట్ కాంగ్రెస్‌కే కేటాయించాలి'



భీమారంలో మాట్లాడుతున్న నాయకులు

చెన్నూర్: చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్‌ను కాంగ్రెస్‌కే కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు భూషణ్‌శర్మ, గజ్జెల అంకగౌడ్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం చెన్నూర్ నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను సేకరించి టిక్కెట్ కేటాయించాలన్నారు. సీపీఐ పార్టీకి చెన్నూర్ టిక్కెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. టిక్కెట్ కేటాయింపు విషయంలో అధిష్టానం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చెన్నూరి శ్రీధర్, తగరం వెంకటి, ఈర్ల నారాయణ, చెన్నూరి రాజేశ్, పాతర్ల నాగరాజు, సుమంత్, సుల్తాన్, బొడ్డు రాకేశ్, ముంతాజ్‌లు పాల్గొన్నారు.

భీమారం: చెన్నూరు నియోజవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి టిక్కెట్ కేటాయించాలని మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. భీమారం మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టు ఉన్న చెన్నూరును, పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయిస్తే తీవ్ర నష్టం జరిగే అవకాశాలున్నాయన్నారు. అధిష్టానం ఆలోచించి కాంగ్రెస్‌కే చెన్నూరును కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు గుడిమల్ల వెంకటేశ్, లాజర్ రాములు, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు



కాంగ్రెస్‌లో చేరుతున్న జగన్మోహన్



నెన్నెలలో బాణసంచా పేల్చి సంబురాలు

- ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్‌కు టిక్కెట్ కేటాయించడంపై హర్షం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ ఎన్నికల వ్యూహరచన కమిటీ చైర్మన్ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుకు టిక్కెట్‌ను కేటాయిస్తూ ఆదివారం కాంగ్రెస్ అధిష్టానం జాబితాను విడుదల చేయడంపై జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి, ప్రేమ్‌సాగర్‌రావుకు అభినందనలను తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ.. మంచిర్యాల అభ్యర్థిగా టిక్కెట్‌ను మొదటి జాబితాలోనే ప్రకటించడంపై రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మంచిర్యాల పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్, మాజీ పట్టణ అధ్యక్షుడు కలువల జగన్మోహన్‌రావు, ఆయన అనుచరులు 250మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రేమ్‌సాగర్‌రావు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని నంనూర్‌కు చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఒడ్డె శ్రీనివాస్, హాజీపూర్ మండల ఎంపీపీ కో ఆప్షన్ ఎం.డీ.రఫీక్‌లతో పాటు నంనూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రేంసాగర్‌రావు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు

ఉప సర్పంచ్‌ల చేరిక

దండేపల్లి: మండలంలోని ధర్మరావ్‌పేట ఉపసర్పంచ్ గంగన్న, లక్ష్మీకాంతపూర్ ఉపసర్పంచ్ రాజు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ ఎన్నికల స్ట్రాటజీ కమిటీ చైర్మన్ ప్రేంసాగర్‌రావు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు, గూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు సత్యంరావు, సుభాష్ పాల్గొన్నారు.

సంబురాలు..

నెన్నెల: బెల్లంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గడ్డం వినోద్‌కు ఆ పార్టీ టికెట్ ఖరారు చేయడంతో నెన్నెలలో కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, కార్యకర్తలు తిరుపతి, గంగయ్య, రమేష్, శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

బాల్క సుమన్‌పై భగ్గుమన్న జర్నలిస్టులు



జన్నారం: రాస్తారోకో చేస్తున్న విలేకరులు, నాయకులు



కాసిపేట ప్రెస్‌క్లబ్ ఎదుట నిరసన



నస్పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి

- భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- నల్లబ్యాడ్జీలు ధరించి రాస్తారోకోలు చేసిన విలేకరులు

జన్నారం/తాండూర్/మందమర్రిరూరల్/కాసిపేట/భీమారం/నెన్నెల/భీమిని/నస్పూర్: చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ విలేకరులపై చేసిన వ్యాఖ్యలకు జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. జిల్లా వ్యాప్తంగా, పలు మండల కేంద్రాల్లో జర్నలిస్టులు నిరసన తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తున్న విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఉన్న విషయాలను పత్రికల్లో రాస్తే, కక్ష సాధింపు చేసే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. విలేకరులకు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాసిపేట, నెన్నెల, భీమారం,కన్నెపల్లి, నస్పూర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. జన్నారం, తాండూర్‌లో రాస్తారోకో చేపట్టి ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ పార్టీలు మద్దతు తెలిపాయి. జర్నలిస్ట్‌లపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని, వెంటనే క్షమాపణ చెప్పాలని మందమర్రిలో వైఎస్సార్‌టీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అజీమొద్దీన్ డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

దండారి ఉత్సవాల నిర్వహణపై సమావేశం

దండేపల్లి: మండలంలోని గుడిరేవు గోదావరి ఒడ్డున గల శ్రీపద్మల్‌పురి కాకో ఆలయంలో దసరా పండగ నుంచి నిర్వహించే దండారి ఉత్సవాల నిర్వహణపై ఆదివారం ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆది వాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఉత్సవాల విధి విధానాలపై చర్చించారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా కుమారస్వామి

దండేపల్లి: గౌడ సంఘం దండేపల్లి గ్రామ అధ్యక్షుడిగా తాళ్ల కుమారస్వామిగౌడ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి కమిటీని వేయనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నా యకులు శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్, కమలాకర్, చిన్నగౌడ్, పోషన్న, రవిగౌడ్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

జన్నారం: మండలంలోని కవ్వాల్‌లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు అబ్దుల్ ముజ్జు, ఆకుల రాకేష్ గౌడ్, సంఖ్య మహేష్, తుడుం అనిల్, వేల్పుల సురేష్, గోపాల నవీన్, ఆకు ల శ్రావణ్, ఏల్పుల సునీల్, కాల్వ సురేష్, అంబటి సందీప్, శ్రీనాథ్, వేల్పుల ప్రవీణ్, అల్తాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ప్రకటనపై హర్షం



జిల్లా కేంద్రంలో సంబురాలు



భీమారంలో టపాసులు కాలుస్తూ...

మంచిర్యాలటౌన్/శ్రీరాంపూర్/తాండూర్/చెన్నూర్/భీమారం/నెన్నెల/కాసిపేట/కోటపల్లి/భీమిని/మందమర్రిరూరల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన మేనిఫెస్టోపై జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా నడిపెల్లి దివాకర్‌రావుకు, చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థిగా బాల్క సుమన్‌కు, బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా దుర్గం చిన్నయ్యకు బీ ఫాం ఇవ్వడంపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పలుచోట్ల బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి పెట్టారు. ఇప్పటికే కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు, ప్రజలకు అవసరం ఉన్న పలు పథకాలను మేనిఫెస్టోకు సంబంధం లేకుండా అమలు చేశారని పార్టీని పలువురు కొనియాడారు. ప్రస్తుతం ప్రకటించిన అంశాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేవిగా ఉన్నాయని, మూడోసారి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, యువ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, శ్రీరాంపూర్‌లో సింగపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజేంద్రపాణి, నాయకులు శంకర్, శ్రీను, స్వామి, రాజు, తాండూర్‌లో ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, జెడ్పీటీసీ బానయ్య, ఎంపీటీసీ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోష్ కుమార్, చెన్నూర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు రెవెల్లి మహేశ్, అనిల్, భీమారంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సరోత్తంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, సర్పంచ్ రాంరెడ్డి, నెన్నెలలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, రైతు సమితి అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఎంపీటీసీ తిరుపతి, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మార్కెటింగ్ డైరెక్టర్ మధు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందూరి రమేష్, కాసిపేటలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, కోటపల్లిలో మారిశెట్టి విద్యాసాగర్, నాయకులు గుర్రం రాజన్న, వాల వెంకటేశ్వర్ రావు, సతీశ్, రమేశ్, శ్రీనివాస్, చంద్రు, భీమినిలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్‌గుప్తా, కన్నెపల్లి జెడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, మందమర్రిలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ ఎన్ని కల ఇన్‌చార్జి కెంగర్ల మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సంపత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రంజిత్ కుమార్

మంచిర్యాలటౌన్: రెడ్‌క్రాస్ సొసైటీ మంచిర్యాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలోని బ్లడ్‌బ్యాంకులో ఆదివారం తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం హిమోటాలజి మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. అమెరికన్ అంకాలజీ ఆసుపత్రి హైదరాబాద్‌కు చెందిన హిమోటోలోజిస్ డాక్టర్ రంజిత్‌కుమార్ 70మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన బ్లడ్‌ను అందించడంతో పాటు, వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంకాలజీ వైద్యులు కౌశిక్, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ చందూరి మహేందర్, తలసేమియా ట్రాన్స్‌ఫిషన్ ఇన్‌చార్జి కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, నర్సులు సంధ్య, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఎన్నిక

మంచిర్యాలఅర్బన్: జిల్లా ప్రైవేట్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్(మందమర్రి), జనరల్ సెక్రటరీగా నర్సయ్య(మంచిర్యాల), కోశాధికారిగా నవీన్‌కుమార్(మంచిర్యాల) ఎన్నికయ్యారు.